**మ్యాగ్డీ ఎయిసా**

ఈజిప్టునకు చెందిన మ్యాగ్డీ ఎయిసా 7 రోజుల్లో 7 ప్రపంచ వింతలను సందర్శించి జూలై 17న గిన్నిస్ రికార్డుల్లో చేరారు. వీటిని కేవలం 6 రోజుల 11 గంటల 52 నిమిషాల్లో సందర్శించారు. గ్రేట్ వాల్ ఆఫ్ చైనాతో యాత్రను ప్రారంభించి తర్వాత తాజ్‌మహల్, జోర్డాన్‌లోని పురాతన నగరం పెట్రా, ఇటలీ, రోమ్‌లోని కోలోజియం, బ్రెజిల్‌లోని క్రీస్ట్ ఆఫ్ రిడీమర్, పెరూలోని మచు పిచు, మెక్సికోలోని పురాతన నగరం షిపెన్ ఇట్జాతో యాత్రను ముగించారు.



# రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల్లో ఉపాధి ఎక్కువగా ఉన్న జిల్లా?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**ఎకానమీ**

**1. 2022-23లో తెలంగాణ రాష్ట్రంలో భూ వినియోగం, రాష్ట్రం మొత్తం భౌగోళిక విస్తీర్ణం శాతాలను జతపర్చండి?**

ఎ. నికర సాగు విస్తీర్ణం 1. 5.78 శాతం
బి. అటవీ విస్తీర్ణం 2. 7.62 శాతం
సి. సాగు రహిత భూమి 3. 52.88 శాతం
డి. వ్యవసాయేతర భూమి 4. 24.70 శాతం

1) ఎ-3, బి-4, సి-2, డి-1
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**2. ఖల్సా (రైత్వారీ) పద్ధతిలో సరైనవి గుర్తించండి?**

ఎ. నిజాం రాజ్యంలో 60 శాతం సాగు భూమి నిజాంల ప్రత్యక్ష పాలన కింద ఉండే వీటినే ఖల్సా భూములు అంటారు
బి. ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి శిస్తు వసూలు చేసేది
సి. ఈ విధానంలో దేశ్‌ముఖ్, సర్ దేశ్‌ముఖ్, దేశాయ్, సర్ దేశాయ్, పండిత్, కరణం మొదలైన రకాల రూపంలోని మధ్యవర్తుల నుంచి 'వేలం పాట' ద్వారా ఎంపిక చేసిన వారికి రైతుల నుంచి శిస్తు వసూలు చేసే హక్కు ఇచ్చేవారు

1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) పైవన్నీ సరైనవే

**3. నిజాం రాష్ట్రంలో భూస్వామ్య పద్ధతుల్లో సరైనవి గుర్తించండి?**

ఎ. 1949 నాటికి జాగీర్దార్ల సంఖ్య 1500 ఉండగా వీరి ఆధీనంలో ఉన్న గ్రామాల సంఖ్య 6560
బి. నిజాం తన వ్యక్తిగత అవసరాల కోసం కేటాయించుకున్న గ్రామాలు సర్ఫేఖాస్ కిందకు వస్తాయి. సర్ఫేఖాస్ ప్రాంతం 1894 గ్రామాలకు విస్తరించి ఉంది
సి. నిజాం కాలంలో 16 రకాల ఇనాందార్లు ఉండేవారు. 8 లక్షల ఎకరాలకు పైగా భూమి ఇనాందార్ల చేతిలో ఉండేదని అంచనా
డి. నిజాం కాలంలో 1891లో భూస్వాముల సంఖ్య లక్ష నుంచి 1921 నాటికి 76 లక్షలకు పెరిగింది

1) ఎ, సి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

**4. ప్రాజెక్టులు, వాటి విద్యుత్ సామర్థ్యాలను జతపర్చండి?**

ఎ. నాగార్జునసాగర్ 1. 815.6 మె.వా
బి. జూరాల 2. 234 మె.వా
సి. పులిచింతల 3. 120 మె.వా
డి. పాలేరు 4. 9.16 మె.వా
ఇ. పోచంపాడు 5. 36 మె.వా

1) ఎ-1, బి-2, సి-3, డి-5, ఇ-4
2) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
3) ఎ-1, బి-2, సి-4, డి-3, ఇ-5
4) ఎ-1, బి-2, సి-5, డి-4, ఇ-3

**5. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**

ఎ. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం దేశంలో తలసరి విద్యుత్ అందుబాటురీత్యా 5వ స్థానంలో ఉంది
బి. రాష్ట్రంలో తలసరి విద్యుత్ అందుబాటు వృద్ధి రేటులో తెలంగాణ దక్షిణ భారత్‌లో మొదటి స్థానంలో, దేశంలో 3వ స్థానంలో ఉంది
సి. రాష్ట్రంలో విద్యుత్ కనెక్షన్ల శాతం ఎక్కువగా ఉన్నది వ్యవసాయ రంగం

1) ఎ 2) ఎ, సి
3) పైవన్నీ సరైనవే 4) ఎ, బి

**6. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**



ఎ. టీ వర్క్స్ 2023, మార్చి 2న ప్రారంభించారు
బి. టీ వర్క్స్ దేశంలో అతిపెద్ద పూర్తి సమగ్ర హార్డ్‌వేర్ నమూనా కేంద్రం
సి. రాష్ట్రంలో మహిళా వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు, వేగవంతం చేయడానికి ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ నాయకత్వం వహిస్తుంది
డి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో దశల వారీగా 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్లకు సంబంధించిన ప్రాథమిక అంశాలను నేర్పించడం కోసం టీజీ క్లాస్ (టీజీ సీఎల్ఏఎస్ఎస్)ను ప్రవేశ పెట్టారు (టీజీ క్లాస్- తెలంగాణ స్టేట్ కంప్యూటర్ లిటరేచర్ అండ్ స్కిల్స్ ఇన్ స్కూల్స్)

1) ఎ, సి, డి 2) బి, సి, డి
3) పైవన్నీ సరైనవే 4) బి, సి

**7. సేవారంగ పాలసీ, ప్రవేశ సంవత్సరాలను జతపర్చండి?**

ఎ. టీ హబ్ 1. 2015
బి. టీఏఎస్‌కే 2. 2014
సి. టీ వాలెట్ 3. 2017
డి. టీ యాప్ ఫోలియో 4. 2018

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-1, బి-4, సి-2, డి-3

**8. ఎంఎస్ఎంఈలో సరికానివి గుర్తించండి?**

ఎ. రాష్ట్రంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌లో నమోదైన ఎంఎస్ఎంఈ తరహా పరిశ్రమల సంఖ్య 8,93,790
బి. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల యూనిట్ల సంఖ్య ఎక్కువగా ఉన్న జిల్లా- హైదరాబాద్, తక్కువగా ఉన్న జిల్లా- ములుగు
సి. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల్లో ఉపాధి ఎక్కువగా ఉన్న జిల్లా- హైదరాబాద్, తక్కువగా ఉన్న జిల్లా- నారాయణపేట

1) సి 2) బి 3) ఎ, బి 4) ఎ, బి, సి

**9. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**

ఎ. ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 (2019-20) ప్రకారం రాష్ట్ర అక్షరాస్యత రేటు 73.4 శాతం ఉండగా, పురుషుల అక్షరాస్యత 82 శాతం, స్త్రీల అక్షరాస్యత రేటు 64.8 శాతం నమోదయ్యింది
బి. 14-18 సంవత్సరాల వయస్సు గల పిల్లల శాతం జాతీయ స్థాయిలో 13.2 శాతం అయితే తెలంగాణ 22.1 శాతం బడి బయటే ఉన్నారని నమోదయ్యింది
సి. రాష్ట్రంలో 17-18 సంవత్సరాల వయస్సు గలవారు 40.1 శాతం విద్యావ్యవస్థకు దూరంగా ఉన్నారు

1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**10. రాష్ట్ర జీఎస్‌వీఏలో రంగాలు, 2023-24లో ప్రస్తుత ధరల వద్ద జీఎస్‌వీఏలో రంగాల వారీగా వాటా (శాతాల్లో)లను జతపర్చండి?**

ఎ. వ్యవసాయ రంగం 1. 65.7 శాతం
బి. పారిశ్రామిక రంగం 2. 18.5 శాతం
సి. సేవా రంగం 3. 15.8 శాతం

1) ఎ-1, బి-2, సి-3 2) ఎ-3, బి-1, సి-2
3) ఎ-3, బి-2, సి-1 4) ఎ-2, బి-1, సి-3

**11. రాష్ట్ర వ్యవసాయ వాతావరణ మండలం, వాటి ప్రధాన కేంద్రాలను జతపర్చండి?**

ఎ. ఉత్తర తెలంగాణ మండలం 1. పొలాస
బి. మధ్య తెలంగాణ మండలం 2. వరంగల్
సి. దక్షిణ తెలంగాణ మండలం 3. పాలెం

1) ఎ-2, బి-3, సి-1 2) ఎ-1, బి-2, సి-3
3) ఎ-1, బి-3, సి-2 4) ఎ-2, బి-1, సి-3

**12. అభయహస్తం (ప్రజాపాలన) పథకంలో సరికాని అంశాన్ని గుర్తించండి?**

ఎ. 2023, డిసెంబర్ 27న మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజాభవన్‌లో అభయహస్తం 6 గ్యారంటీల పథకం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు
బి. ఈ పథకంలో అర్హులు ఎవరో తెలుసుకోవడానికి 2023, డిసెంబర్ 28 నుంచి 2024, జనవరి 6 వరకు గ్రామాలు, పట్టణాల్లో వార్డుల వారీగా సభలు నిర్వహించి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు
సి. ఈ పథక దరఖాస్తుల్లో 6 గ్యారంటీలకు ఒకే ఒక దరఖాస్తు విడుదల చేశారు
డి. ఈ పథకంలో 1,25,84,383 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి

1) ఎ, బి, డి 2) బి, సి
3) సి 4) ఎ, డి

**13. తెలంగాణ ప్రభుత్వ పథకాలకు సంబంధించి సరైన జతను గుర్తించండి?**

ఎ. T SAFE 1. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం
బి. చేయూత 2. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల ఆరోగ్య బీమా
సి. గిగ్ కార్మికుల ప్రమాద బీమా 3. ట్రావెల్ సేఫ్
డి. గృహజ్యోతి 4. 5 లక్షల ప్రమాద బీమా
ఇ. మహాలక్ష్మి 5. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

1) ఎ-3, బి-2, సి-1, డి-4, ఇ-5 2) ఎ-3, బి-2, సి-4, డి-1, ఇ-5
3) ఎ-3, బి-1, సి-4, డి-2, ఇ-5 4) ఎ-3, బి-2, సి-4, డి-5, ఇ-1

**14. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**

ఎ. నిమ్స్ (నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)ను 1962లో హైదరాబాద్‌లో ప్రారంభించారు
బి. తెలంగాణలో ప్రధాన క్యాన్సర్ హాస్పిటల్ మెహదీ నవాజ్ జంగ్ (ఎంఎన్‌జే) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ
సి. 2027 నాటికి తెలంగాణ కుష్ఠు రహిత రాష్ట్రంగా సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది
డి. 2025 నాటికి తెలంగాణ క్షయ రహిత రాష్ట్రంగా సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకున్నది

1) పైవన్నీ సరైనవే 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, డి

**15. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన ఒక విభాగం ఏది?**

1) మహాత్మాగాంధీ గ్రామీణ సంస్థ
2) వినోబాభావే గ్రామీణ సంస్థ
3) రాజీవ్ గ్రామీణ సంస్థ
4) స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ

**16. అస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ ప్రోగ్రామ్ (ఏడీపీ) ఆకాంక్షిత జిల్లా కార్యక్రమంలో సరైన అంశాలను గుర్తించండి?**

ఎ. ఈ పథకాన్ని 2018లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రారంభించారు
బి. ఈ పథకం దేశంలో 28 రాష్ట్రాల్లో, 112 జిల్లాల్లో అమలవుతుంది
సి. ఈ పథకం తెలంగాణలో మూడు జిల్లాల్లో అమలవుతుంది

1) బి, సి 2) ఎ, బి, సి
3) ఎ, సి 4) ఎ

**17. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**

ఎ. తెలంగాణ బడ్జెటరీ మిగులు నిధులను లెక్కించడానికి 1969, జనవరి 23న కుమార్ లలిత్ కమిటీ ఏర్పాటు చేశారు
బి. కుమార్ లలిత్ కమిటీ 1956, నవంబర్ నుంచి 1969, మార్చి 31 వరకు తెలంగాణ మిగులు నిధులను లెక్కించాడు
సి. కుమార్ లలిత్ కమిటీ ప్రకారం తెలంగాణ మిగులు నిధులు రూ.34.09 కోట్లు

1) పైవన్నీ సరైనవే 2) ఎ, బి
3) ఎ, సి 4) ఏదీకాదు

**18. హైదరాబాద్ రాష్ట్రంలో సరైన అంశాలను గుర్తించండి?**

ఎ. మొత్తం జిల్లాల సంఖ్య- 16
బి. తెలంగాణలో 8 జిల్లాలు, మరాఠ్వాడాలో 4 జిల్లాలు, కన్నడలో 4 జిల్లాలు ఉన్నాయి
సి. 1951 నాటికి జనాభా 18.7 మిలియన్లు

1) ఎ, బి, సి 2) ఎ, సి
3) ఎ, బి 4) ఏదీకాదు

**19. కింది వాటిని జతపర్చండి?**

ఎ. పెద్ద మనుషుల ఒప్పందం 1. 1956
బి. అష్టసూత్ర పథకం 2. 1969
సి. ఎస్‌కే థార్ కమిషన్ 3. 1948
డి. జయభారత్ రెడ్డి కమిటీ 4. 1984

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-1, బి-3, సి-4, డి-2
4) ఎ-2, బి-1, సి-3, డి-4

**20. కింది వాటిని జతపర్చండి?**

| గ్రామం | ప్రసిద్ధి |
|---|---|
| ఎ. సేంద్రీయ వ్యవసాయం | 1. ఇబ్రహీంపూర్ |
| బి. తెలంగాణ తొలి నగదు రహిత గ్రామం | 2. ముల్కనూర్ |
| సి. మహిళా పాల కేంద్రం | 3. అంకాపూర్ |
| డి. విత్తన భాండాగారం | 4. నాగ సముద్రం |

1) ఎ-4, బి-2, సి-1, డి-3
2) ఎ-4, బి-1, సి-3, డి-2
3) ఎ-4, బి-1, సి-2, డి-3
4) ఎ-4, బి-2, సి-3, డి-1

**21. 2023-24 తెలంగాణ పారిశ్రామిక ఉపరంగాల వారీగా నమోదైన వృద్ధి రేటు అవరోహణ క్రమంలో అమర్చండి?**

ఎ. నిర్మాణ రంగం బి. గనుల, తవ్వకాలు
సి. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా
డి. తయారీ రంగం

1) బి, ఎ, సి, డి 2) ఎ, సి, డి, బి
3) ఎ, బి, డి, సి 4) ఎ, బి, సి, డి

**22. పరిశ్రమలు, ప్రాంతాలను జతపర్చండి?**

ఎ. నిజాం షుగర్ ఫ్యాక్టరీ 1. మంచిర్యాల
బి. అజాంజాహీ మిల్లు 2. వరంగల్
సి. వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ 3. హైదరాబాద్
డి. స్పాంజ్ ఐరన్ 4. పాల్వంచ
ఇ. అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 5. బోధన్

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
2) ఎ-5, బి-2, సి-1, డి-3, ఇ-4
3) ఎ-5, బి-2, సి-3, డి-4, ఇ-1
4) ఎ-5, బి-2, సి-3, డి-1, ఇ-4

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-4, | 3-4, | 4-2, |
| 5-4, | 6-3, | 7-1, | 8-1, |
| 9-3, | 10-3, | 11-2, | 12-3, |
| 13-2, | 14-3, | 15-4, | 16-1, |
| 17-3, | 18-2, | 19-1, | 20-3, |
| 21-4, | 22-3. | | |

పన్నాల
శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ
9866709280
హైదరాబాద్

